# 19వ పుష్పము

19. ఓం శ్రీ సాయి - యశఃకాయ షిర్డీ వాసినే నమః

1) నామ పారాయణ ప్రియుడు

"కశబ్దః సుఖ వాచకః

తేనస్తూయత ఇతికః"॥ కం బ్రహ్మ (-చాం.ఉ.) ఇతిశ్రుతే. కాయ క్ష్మసుఖ స్వరూడని స్తోత్రము చేయబడువాడు. యశఃకాయు డనగా కీర్తియే శరీరముగా కలవాడు లేక కీర్తియే సుఖ స్వరూపుడని స్తోత్రము చేయబడువాడు. అటువంటి వారికి శరీరం అంతరించినా కీర్తి ఆచంద్రార్కముగా యుంటుందది. షిర్డీసాయి 1918లో అవతారం చాలించారు. ఆయనయే 1926 సం॥లో పర్తి సాయిగా అవతరించారు. ఉపాధి భేదమేకాని, యిద్దరు ఒక్కరే. అదే అభయ ప్రదానం. అదే అనుగ్రహము భక్తులయందు ఇద్దరు ప్రేమ స్వరూపులే. సత్యసాయి యశస్సు ప్రపంచ వ్యాప్తము. శ్రీ గాయత్రీ స్వామికి షిర్డీసాయి అన్నారు, "నేను 8 సం॥లు సమాధిలోనుండి, శ్రీ సత్యసాయి రూపము న వచ్చితిని పుట్టపర్తికి. నా యశః కాయము, గోత్రము, సూత్రము, శక్తి, జ్ఞానము, లోక కల్యాణ నిమిత్తములైన ధర్మ ములన్నియు నాతో తెచ్చితిని". పెదబొట్టు వచ్చినపుడు "నన్ను మరిచావా" అన్నారు స్వామి. తన 14వ సంవత్సర మున స్కూలు నుంచి వచ్చి, పుస్తకాలు పారవేసి "నేను మీ సత్యనుకాను, భక్తులు నన్ను పిలుస్తున్నారు" అని వెళ్లి "మానస భజరే గురు చరణం" అని భజన ప్రారంభించారు. తరువాత తన తండ్రి పుష్పాలు వెదజల్లి, తాను షిర్డీ సాయిబాబా అని నిరూపించాడు. అట్టి యశఃకాయ షిర్డీ వాసినికి నా నమస్కారము.

2) కవీశ్వరుడైన వాణి స్వరూపుడు - కృష్ణుడు

మేలు మేలు పాండవుల గాచినావు
కంసుని మదమణచినావు
వసుదేవ, దేవకీల చెర విడిపించినావు
పదహారు వేల, రమా మణులనుబ్రోచినావు ॥

అట్టి శ్రీకృష్ణ పరమాత్మ అవతారము తరువాత, శ్రీ సాయిబాబా అవతారము వచ్చింది. పాండవులు ధర్మ స్వరూపు లు. శ్రీకృష్ణుని పాండవ పక్షపాతి అన్నారు. వీరు భక్తులే కాదు బంధువులు కూడను. ఒకరోజు శ్రీకృష్ణుడు, వేలు కోసుకున్నాడు. రక్తము కారిపోతోంది. రుక్మిణీ, సత్యభామలు తెల్లబోయి చూస్తున్నారు. అక్కడనే యున్న ద్రౌపది తన చీర చించి తెగిన కృష్ణుని వేలుకి కట్టు కట్టింది. నిండు సభలో, ద్రౌపది వస్త్రాలు వలుస్తున్నప్పుడు "శ్రీకృష్ణా" అని అరచింది. అక్షయ చీరలు ఇచ్చి, ద్రౌపది మానాన్ని కాపాడాడు కృష్ణ పరమాత్మ. మేనమామ కంసుడు అతి క్రూరుడు. తండ్రిని చెరసాలలో పెట్టి రాజ్యానికి వచ్చాడు. అట్టి కంసుని చంపి, చెర విడిపించాడు. అట్లాగే దేవకీ వసుదేవులను, కంసుడు చెరసాలలో పెట్టాడు. వారిని విడిపించుచు 16వేల గోపికా స్త్రీలను చెరనుండి విడి పించి శ్రీకృష్ణ పరమాత్మ రక్షించాడు.

3) సకలతత్త్వ బోధకుడు - అహం బ్రహ్మాస్మి - మహావాక్యం

యజుర్వేద మహావాక్యం "అహం బ్రహ్మాస్మి" ఇందులో మూడు పదములు ఉన్నవి. అహం, బ్రహ్మ, అస్మి. ఈ అహం అనగా పరిపూర్ణత్వమని యర్థము. మానవునకు అనేక తత్వములు కలిగి యుంటాయి. అన్ని సంకల్పముల కంటె మొదటిది "అహం". అహం వచ్చిన తరువాతనే, మిగిలిన సంకల్పములు కలుపుతూ వుంటాయి. నేను అనే సంకల్పమే లేకున్న, మిగిలినవి వచ్చుటకు వీలులేదు. స్థూలము, సూక్ష్మము. కారణము అనే మూడు తత్వాలలోను అహం ఏకత్వంగా వుంటుంది. ఈ అనేకత్వము నందు ఏకత్వమే అహం. నామములు వేరుగాని, నేను అనేది ఒక్కటే జవాబు వస్తుంది. ఆ "నేనే" అహం. అది సర్వత్రా వుంది. ఈ అహంను బ్రహ్మలో అస్మి అంటే అయివున్నది.

పెరుగు చెయ్యాలంటే పాలలో పెరుగు కలుపుతున్నాము. పెరుగు, పాలు కలిసినప్పడే, మరల పెరుగు అవుతుంది. అయితే ఆ పెరుగు ఎట్లా వచ్చింది. ఆ పెరుగు పూర్వం పాలే, జీవితం అనే పాలలో అనంతంగా, సర్వత్రా వ్యాపించు, దైవత్వమనే పెరుగు కలిసినప్పడు జీవితం కూడా బ్రహ్మత్వంగా మారిపోతుంది. అందుకనే "బ్రహ్మవిత్, బ్రహ్మైవ భవతి" అన్నారు. అహంను బ్రహ్మతో అసి, అనగా కలిపినప్పడు, అహం కూడా బ్రహ్మత్వంగా మారిపోతుంది. మన తత్త్వమును, దైవత్వములో చేర్చినప్పడు మనం కూడా దైవత్వంగా మారిపోతుంది. మన తత్వమును, దైవత్వము లో చేర్చినప్పడు మనం కూడా దైవత్వంగా మారిపోతాము. ఈ పెరుగు అయిన తరువాత ఏమి జరుగుతుంది? ఇట్లు కలిపిన తరువాత, విచారణ శక్తిని, మీమాంసను, ప్రయత్నపూర్వకంగా సాధిస్తున్నారు. అదే మధనం చేయ టం అనగా చిలకడం. దీని వలన నమ్మకము, ప్రేమ, శాంతి, సత్యము, ఆనందము అనే వెన్న ఉద్భవిస్తుంది. కావున సర్వ శాస్త్రముల, సర్వవేదముల సారము మథించిన సుధా నిధియే. ఆధ్యాత్మికమని వర్ణించారు. ఆనందము నమ్మకము పైన ఆధారపడి యుంటుంది. నమ్మకమనేది హృదయం నుంచి వచ్చేది. ఆత్మయే అహం అనుకోవాలి. అప్పడు దైవత్వంగా మారిపోతుంది. నిద్ర చిన్న మరణం. అసలు నిద్ర శాశ్వత మరణము. ఈ రెంటి మధ్య సం బంధ బాంధవ్యములు విచారణ చేయాలి. ఇట్లా విచారణ చేసేటటువంటిదే "అహం బ్రహ్మాస్మి" ఈ రెండింటిని అహం, బ్రహ్మను, అసి చేస్తుంది (1-1-83).

4) జ్ఞాన స్వరూపుడు - (బృహదారణ్యోపనిషత్ నుండి)

మం॥ బ్రాహ్మనా ఇదమగ్ర అసీత్తదాత్మానా మేమైవాత్ । అహం బ్రహ్మ

సీతి । తస్మాత్తత్సర్వను భవత్ । ........ పురుషో దేహన్

భునక్తే కస్మిన్నేవ పశనాలీయమానే। ప్రియం యదేత మనుష్యా విద్యు॥

(1-4-10)

తా॥ ఈ కనపడే సర్వం, బ్రహ్మ జ్ఞానం కంటే వేరుకాదు. పూర్వము పరబ్రహ్మగానే యుండెను. అట్టి ఆ పర బ్రహ్మము మాయా స్వరూపములు, బ్రహ్మాది శరీరముల యందు తాను ప్రవేశించి, ఆయా సంబంధములైన, నామ రూపముల చేత, నేను నా సంబంధమైంది. నీవు నీ సంబంధమైనది, యనుచు, స్వస్వరూప, పరిస్మృతి వల్లనైన, భ్రమ జ్ఞానముచే నగు దేహాది అధ్యారోపణములు గలదై, సద్గురు కటాక్షాదులను, నిమిత్తము ద్వారా, అజ్ఞానాగతములైన, దేహాది అధ్యారోపణములు పోగా, తాను పరబ్రహ్మము మాత్రమై, నేను పరబ్రహ్మము నైతినవి, శేషించుచున్నది. అట్లుండుటయే తన్ను తాను చూచుకొనుట యను వ్యవహారము - అట్లు తెలిసికొనుట వలన, సర్వము తానే యగుచున్నది. ఈ ప్రకారము దేవతల లోపలనైనను, మనుషుల లోపలనైనను తెలిసికొన్న వాడు. ఆ పరబ్రహ్మ మగుచున్నాడు. అందులకు దృష్టాంతము వామదేవుడు .... నేను పరబ్రహ్మము నైతినని ఎవడు తెలిసి కొనునో వాడు సర్వాత్మ భావము పొందుచున్నాడు. అట్టి సర్వాత్మ భావము భంగపరచుటకు దేవతలు సమర్థులు కారు. అట్టి బ్రహ్మవేత్తయే దేవతలకు ఆత్మయగుచున్నాడు. ... ఇట్లు బ్రహ్మవేత్తగానివాడు, దేవతలకు భృత్యుడగు చున్నాడు. అందుచే మనుష్యులు పరబ్రహ్మతత్వం తెలిసికొనుటకు దేవతలకు ఇష్టము కాదు.

5) ప్రేమ స్వరూపుడు

"మానవుల హృదయాలన్ని మంచివైపు మార్చుటయే నా కర్తవ్యం" అన్నారు స్వామి. దీనికోసం అనేక విధము లైన పరికరాలు ఉపయోగిస్తున్నారు. మహిమలు చేసి ఆనందం చేకూరుస్తున్నారు. కర్నాటక రాష్ట్రములో యున్న సిర్సీలో భజన చేయునపుడు, స్వామికోసం, ఒక కుర్చీ వేస్తారు. స్వామి కూర్చుంటారని వారి భావన. పట్టువస్త్రం కుర్చీ మీద ఉంటుంది. ఒకసారి భజన సమయములో ఆ పట్టువస్త్రం ముందు వెనకల "ఓం" అనే అక్షర రూపం లో కనబడినది ఆ పట్టువస్త్రం.

దివ్య చికిత్స : వామనుడు మూలవ్యాధితో భాదపడుతూ వుంటే ప్రార్థించగా రాత్రి నిద్రలో ఆపరేషన్ చేసి ఆ మూలవ్యాధిని (పైల్స్) నివారణ చేసారు. వామనుడు పరమభక్తుడు అయినాడు. ఇప్పటి ప్రశాంతి నిలయం 1950లో ప్రారంభించి, 1952లో పూర్తిచేశారు. రెండు సం॥ పట్టింది. ఆశ్చర్యం, మానవుని మనస్సును మార్చుట చేతే ఇనుప దూలాలు, అచ్చటికి చేరగలిగాయి. అది ఒక చక్కని మహత్వములతో కూడిన చరిత్ర.

6) సర్వజన ప్రియుడు :

స్వామి అంతరంగ భక్తుడు బూర్గుల రామకృష్ణారావు యొక్క స్వామిని గురించిన అనుభూతి.

ప॥ శివుడవో, కేశవుండవో, గిరిజా ప్రియుండవో ।
అవనిపుట్టి, మర్త్యుల కనారత భక్తిని బోధసేయుచున్
భవభయహారివై సకల భద్రములను సమకూర్చు యోగి పుం
గవుడవు । మానవుండవా । వికల్ప వితర్కములేల మాకిల?

ప॥ కరముల్ ద్రిప్పచు, అంతరంగమున లోకానుగ్రహ నగ్రతల్
పరిపాలించుచు, కన్నుదోయి అధర ప్రాంతంబులన్ ద్వత్కృపా
పరిపక్వామృత హాసరేఖ లేలమిన్ భక్తావళిపై జల్లుచు,
సరస్ జేరెడు, తృసాకృతి హృట్ స్పందించుచు సాయిశ్వరా॥

శ్రీ రామకృష్ణారావు అంత్యదశలో స్వామి వచ్చి దర్శనమిచ్చి తనలో ఐక్యము చేసికొన్నారు.

7) స్తుతి ప్రియుడు -

ఎడబాటు సహించలేని, గోపికల భక్తిని గూర్చి స్వామి ఇట్లా అన్నారు. దాస్య భక్తికి, గోపికలను, హనుమంతుణ్ణి చెప్పకోవాలి. వీరు నిరంతరము భగవంతుని దాసులుగా యుండి, దైవానుగ్రహాన్ని పొందాలని పరితపించినవారు హనుమంతునికి ఏ సమయములోనైనా, పాద సేవ కావాలి. రామునికి తాను దాసుడిగా యుండాలి. రామాజ్ఞను తాను శిరసా వహించాలి. ఎప్పడు ఇదే భావన. గోపికలు మధురకు పోయిన కృష్ణుని రాకకు ఎదురుచూసి, ఎదురుచూసి కడపటికి విసుగెత్తి పోయారు.

ప॥ ఎంత కాలమీ బాధల్ । కృష్ణా । ఎందుకోసమీ గాధల్ ।
న్యాయము లేదా । మాతో। వాదమా ।
మా పై కరుణయే రాదా । మీ గోపికలు మేమౌనా । కాదా ।
కించబరచ మర్యాదా ॥ఎం॥

నిరంతరము భగవంతునితో వుండాలని, ఆపించేది యీ దాస్య భక్తి. రాముడు ఆవలిస్తే, చిటిక వేసే సేవ కోరు కొని, 24 గం॥ రాముణ్ణి కనిపెట్టుకొని యుండే అవకాశాన్ని సంపాదించుకున్నాడు హనుమంతుడు. చిన్న చిన్న సమయాలలో సైతం భగవంతునితో కలిపి యుండటానికి అవకాశం కోసం కాచుకొని యుండేవాడు.

భజన : అనుపమ సుందర నందకిశోరా। బృందావన। ఘనశ్యాం।
సత్యశాయీ సుందరశ్యాం ॥అ॥
మురళీమాధవ। రాధేగోవింద। మదుసూదన। ఘనశ్యాం
సత్యశాయి సుందర స్యాం ॥అ॥
కుంజనిహారి । మంగళగిరిధారి । కమలనయన భగవాన్ ।
భక్తోంకాప్రభు । పర్తీశ్వర సాయి । నటవరసుందర శ్యామ్
సత్యసాయి సుందర స్యామ్ ॥అ॥

8) వేదాంతవేద్యుడు (ముండకోపనిషత్తు నుంచి)

మం॥ అగ్నిర్మూర్ధా చక్షుషి చంద్ర సూర్యౌ దిశశ్శ్రోత్రే వాగ్వి వృతా
వాయుః ప్రాణోహృదయం విశ్వమస్య పద్భ్యాం పృథివీ, హ్యేష

శ్చకదా ॥ సర్వభూతాంతరాత్మా ॥ (2-1-4)

తా॥ ప్రధముడు, ప్రాణుడను నామాంతరము గలిగినట్టియు, హిరణ్యగర్భునుండి, యండమునకు లోపల పుట్టి యున్నట్టి విరాట్పురుషుడు, తత్పాంతరితుని వలె గనబడుచున్నను, అతడు కూడా, యీ పురుషుని నుండి యే పుట్టుచున్నాడు. అతడును తన్మయుడే. విపులముగా చెప్పబడుచున్నది. విరాట్పురుషునకు, అగ్ని అనగా శిరస్సు ద్యులోకము. ఇచ్చట అగ్ని శబ్దము, ద్యులోకవాచకము - చంద్ర సూర్యులు నేత్రములు - దిక్కులు శ్రోత్రములు. వేదములు వాగ్వ్యాపారములు, వాయువు ప్రాణము - జగత్తు అంతయు హృదయము. అట్టి దేహోపాధియు, విష్ణు శబ్ద వాచ్యుడును, అనంతుడును యగు ఈ దేవుడే సర్వభూతాంతరాత్మ. ఇతడే సర్వభూతముల యందును ద్రష్టయు, శ్రోతయు, మంతయు, విజ్ఞాతయునై యున్నాడు.

**ఓం తత్సత్**